# నీతోడే నే కోరుకున్నా....

విజయ చిల్డ్రన్స్‌వేర్‌లో కష్ట మర్చుకు దుస్తులు చూపిస్తోంది సేల్స్‌గర్ల్ సుకుమారి.

షాపుకు వచ్చినవాళ్ళు దుస్తుల్నే కాకుండా ఆమె అందచందాల్ని సహితం పరిశీలిస్తూ తన్మయత్వం చెందుతున్నారు.

గుండ్రటి ముఖం, ఎర్రని శరీరఛాయ, విశాలమైన నేత్రాలు, పర్వతద్వయాన్ని భ్రమింపజేసే ఎత్తయిన స్తనాలు వాటిపై అస్తవ్యస్తంగా పడి విశ్రాంతి తీసుకుంటున్న సన్నని పైట, పిరుదల వరకు వ్రేలాడే నల్లని పత్తయిన జడ, పిడికిట్లో ఇమిడిపోయేటంతటి సన్నని నడుము, తన వంటి ఛాయతో పోటీపడుతున్న ఎర్రటి వాయిల్ చీర, మ్యాచింగ్ బ్లౌజులో ముద్దమందారంలా వుంది.

పాప పుట్టిన రోజుకు గౌను కొందామని షాపులోకడుగుబెట్టిన కృష్ణ ఆమెను చూసి దిగ్భ్రమ చెందాడు.

చిరునవ్వు చిందించింది సుకుమారి. ప్యాక్ చేసిన బట్టల్ని కష్టమర్చుకందిస్తూ.

ఆమె మోములో ఏ భావము గోచరించడం లేదు.

"బావున్నావా?" కృష్ణ ప్రశ్న.

"ఊ!...." కళ్ళతోనే ఆమె జవాబు.

"ఇక్కడ నువ్వు...."

"సేల్స్‌గర్లని తెలియడంలే..."

మీ సంభాషణకు మేము అడ్డు తగలమన్నట్లు వెళ్ళి పోయారంతా.

"మళ్ళీ ఎంతకాలం తర్వాత నిన్ను చూశాను. పెళ్ళైందా?"

"లేదు."

"ఐతే భర్త బిడ్డలలాంటి బంధాలేవీ అక్కర్లేదను కుంటున్నావన్నమాట."

"భర్తలేకున్నా బిడ్డ ఉన్నాడు."

"అంటే!..."

"అవన్నీ తర్వాత మాట్లాడుకుందాం ముందు మీకేంకావాలో చెప్పండి".

"అదే పాపకి గౌను..."

ఐదేళ్ళ వయసు పిల్లకు సరిపడేటంతటి ఫ్రాకు తీసి చూపించింది సుకుమారి.

"ఎక్కడుంటున్నావ్?"

"గాంధీనగరంలో కళ్యాణమంటపం దగ్గర".

ఆదివారం మీ ఇంటికొస్తాను.

అలాగే అన్నట్లు తల ఊపుతూ పార్సిల్ గౌను ప్యాక్ చేసి ఇచ్చింది సుకుమారి.

ఆ రాత్రి కృష్ణ పడుకున్నాడన్న మాటేగాని అతడి ఆలోచనలన్నీ సుకుమారి చుట్టూ పరిభ్రమి స్తున్నాయి. తను ఆమెను చూసి ఆరేళ్ళవుతుంది. అప్పటికి ఇప్పటికి ఆమె అందం ఏమాత్రం చెక్కుచెదరలేదు. పెళ్ళికాకపోయినా పిల్లాడున్నాడం టుందేమిటి? "కొంపతీసి..." అతడి ఆలోచనలు గతంలోకి పరుగుతీశాయి.

★★★★★

జగదాంబ 70 ఎమ్.ఎమ్. థియేటర్ విడిచిపెట్టారు. ఒకర్నొకరు ఢీకొట్టుకుంటూ జనం హాల్లోంచి బయటకు వస్తున్నారు. రెండో ఆటకి టిక్కెట్ల కోసం బుకింగ్ వద్ద ప్రేక్షకులు బారులుతీర్చి నిరీక్షిస్తున్నారు. సినిమా థియేటర్ ప్రాంగణమంతా మెర్క్యురీ దీపాలతో పట్టపగలులా ఉంది.

బాల్కనీలోంచి బయటకొస్తున్న ఓ అందమైన జంటమీద అందరి కళ్ళూ కేంద్రీకృత మయ్యాయి.

అపురూప సౌందర్యరాశి రాధ. ఆమె చెంత చక్కని పర్సనాలిటీ గల కృష్ణ.

అతడామె చెవుల్ని కొరుకుతున్నాడు. ఆమె నవ్వుతూ ఊ కొడుతోంది.

వారి చేష్టలే తప్ప ఊసులాటలేవీ బయటకు వినిపించడంలేదు.

"రాధా!..."

"ఊ..."

"ఈ రాత్రి మనిద్దరం ఏకాంతంగా గడపాలి."

హాల్లో చేసిన అల్లరిగిల్లరి చాలదా."

"అల్లరే చేశాను. గిల్లరి చేయలేదే!" అన్నాడు కొంటెగా.

"అదిప్పుడు పూర్తి చేయాలనుకుంటున్నావన్న మాట" అన్నది రాధ సిగ్గునభినయిస్తూ.

"ప్లీజ్" అంటూ ఆమె చేయినందుకున్నాడతడు.

"ముహూర్తం పోగానే ఎలానూ మన కళ్యాణం జరిగిపోతుంది. అంతలోనే ఇంత తొందరా."

"ఏమో బాబు నేనంతవరకు ఆగలేను మనకి ప్రదానం ఏనాడో జరిగిపోయింది. అంటే మనిమిరు పురం ఆలుమగలం అయిపోయినట్లేగా సో ఈ రోజు నువ్వు నా మాట కాదనకూడదు..."

"సరే మా స్నేహితురాలు సుకుమారి ఇంటికెళదాం. ఆమె మనకు కావలసిన ఏర్పాట్లు చేస్తుంది".


"థాంక్స్ రాధా... మెనీమెనీ థాంక్స్..."

వెంటనే రిక్షాఎక్కి సుకుమారి ఇంటి కెళ్ళారు.

సుకుమారి రాధ క్లాస్‌మేట్. ఆమెకు తండ్రి లేదు. తల్లి, చెల్లెళ్ళు, అన్నయ్యలు ఉన్నారు. రమేష్ అటెండరు ఉద్యోగం చేస్తూ ఆ కుటుంబాన్ని ఈదు కొస్తున్నాడు.

రాధాకృష్ణలు రిక్షా దిగడం గమనించి "రా రాధా... లోపలకురా" అంటూ ఆప్యాయంగా ఆహ్వానించింది సుకుమారి.

"ఇంట్లో ఒక్కర్తివే ఉన్నావా?" అడిగింది రాధ.



"ఔను!. అమ్మా, చెల్లెళ్ళు నాకు ఇల్లు అప్పగించి హరిశ్చంద్ర నాటకం చూసేందు కెళ్ళారు. అన్నయ్య క్యాంపు వెళ్ళి రెండ్రోజుల యింది.

"లక్కీ ఆపర్చ్యునిటీ" అనుకున్నాడు లోలోన కృష్ణ.

"ఈమె నా స్నేహితురాలు సుకుమారి" కృష్ణకు పరిచయం చేసింది రాధ.

"నమస్కారం" అన్నాడు కృష్ణ ఆమె కళ్ళల్లోకి గుచ్చిగుచ్చి చూస్తూ...

ప్రతి నమస్కారం చేసింది సుకుమారి.

ఆమె తనకు కాబోయే భార్య రాధ కంటే ఎన్నోరెట్లు అందంగా కనిపించింది. ఆకలిగా చూస్తూ సభ్యత కోసం దృష్టిమరల్చాడు కృష్ణ.

"నువ్వేమీ అనుకోకుంటే మేమిద్దరం మీ ఇంట్లో ఈ రాత్రి కొంతసేపు గడపాలనుకుంటు న్నాం" -మనసులో మాట బయటపెట్టింది రాధ.

"విత్ ప్లెజర్. అమ్మావాళ్ళూ ఇంతవేగంగా రారు. హరిశ్చంద్ర నాటకమయేటప్పటికి దాదాపు తెలవారిపోతుంది".

# దూరి వెంకట రావు




"కృష్ణా! ఇంటికెళ్ళి కాస్త రిఫ్రెష్ అయి సుకుమారితో నాటకం చూడటానికి వెళ్తున్నామని చెప్పి పావుగంటలో వస్తాను. నువ్వు ఇక్కడే ఉండు" అంది రాధ స్నేహితురాలివంక కృతజ్ఞతగా చూస్తూ.

"ఓ ఎస్" హుషారుగా అంగీకారం తెలిపాడు కృష్ణ.

కృష్ణ వుండేందుకు గది చూపించింది సుకుమారి.

రాధ వెళ్ళిపోయింది.

"కొంపలేవో తగలబడి పోతున్నట్టు ఇప్పుడే పారిపోవాలా? కాస్సేపు ఉండి వెళితే ఏం? రిఫ్రెష్ అవాలిట... రిఫ్రెష్..." చిరాకుపడుతూ మంచం మీద కూర్చుని వారపత్రిక తీసి పేజీలు త్రిప్పసాగాడు కృష్ణ.

అంతలో లైట్స్ఆఫ్...

ఉన్నపళంగా పరిసరాలు చిమ్మచీకటి అలుముకున్నాయి. గదిలో ఏ వస్తువూ కానరావడం లేదు.

"సుకుమారి గారూ" కేకపెట్టాడు కృష్ణ క్రొవ్వొత్తి వెలిగించి పట్టుకొస్తుందేమోనని.

జవాబు రాలేదు.

"నాటకానికి వెళ్ళిపోయి ఉంటుంది ఇప్పుడెలా? ఇంకా రాధ రాలేదు. కొత్త ప్రదేశమవడంతో ఒంటరిగా అక్కడుండేందుకు బెరుకుగా ఉంది.

మరుక్షణం గదిలో మల్లెపూల పరిమళం చోటు చేసుకుంది.

అడుగుల సవ్వడి...

"రాధ వస్తున్నట్లుంది" అనుకుని ఊపిరి పీల్చుకున్నాడు కృష్ణ.

మెల్లగా బెడ్‌మీంచి లేచాడు.

మెత్తమెత్తని స్పర్శతో శరీరంలో కరెంటు ప్రవహించినట్లయింది.

వెంటనే ఆమె చేయినందుకున్నాడు.

గాజులు గలగలమన్నాయి.

"కరంటు పోయిందా?" ఆమెను దగ్గరకు తీసుకుంటూ అడిగాడు కృష్ణ.

"ఊ..."

"క్రొవ్వొత్తి వెలిగిస్తే బావుంటుందేమో"

"ఊహూ...."

"సిగ్గా!..."

"ఊ..."

"మరి నీ అందం ఎలా చూడను?"

"ఛీ... పో"

మొదటి అనుభవం వలన ఆమె తెగ సిగ్గు పడిపోతోంది ఇక వత్తిడి చేయకూడదనుకున్నాడు

కృష్ణ.

"మాట్లాడు అన్నాడు ఆమె నడుంచుట్టూ చెయ్యివేసి..."

"ఊహుం..."

కోరికతో బలంగా ఆమెను గుండెలకు హత్తుకున్నాడు.

ఆమెనోటి నుండి మరి మాటలు రావడం లేదు. మైకంతో రెప్పలు వాల్చింది. ఎగిసి ఎగిసి పడుతున్నాయి ఆమె వక్షోజాలు.

మెల్లిగా అతడి చేయి ఆమె వక్షస్థలం మీదికి ప్రాకింది.

వెన్నలా కరిగిపోయిందామె.

సుతారంగా ఆమెను ఒడిసి పట్టుకుని బెడ్‌మీద కొచ్చాడు కృష్ణ.

అనిర్వచనీయమైన హాయిలో ఇరువురూ మునిగి పోయారు.

వేడివేడి ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు వారి శరీరాలు చమటలు పట్టాయి.

చీరకుచ్చెళ్ళు సర్దుకుంటూ లేచి వెళ్ళిపోయిందామె.

★★★★★

"సారీ కృష్ణా! నిన్న ఇంటికి వెళ్ళి వెంటనే వచ్చేద్దామనుకున్నాను. అమ్మకు ఒంట్లో బాగులేక పోవడంతో ఉండిపోవలసి వచ్చింది నిన్ను డిసప్పాయింట్ చేసినందుకు క్షమించు".

రాధ మాటలకు షాక్ తిన్నట్లయి పోయాడు కృష్ణ. ఐతే రాత్రి తను ఎవరితో గడిపాడు?

"వస్తాను కాలేజీకి టైమయింది".

సాయంత్రం పార్కులో కలుసుకుందాం" అనేసి వెళ్ళిపోయింది రాధ.

మతిపోయింది కృష్ణకి. రోడ్డు ప్రక్కన వున్న మదువుమీద చతికిలబడ్డాడు.

"సార్ మీరేనా కృష్ణగారంటే"? అడిగాడు పన్నెండేళ్ళ కుర్రవాడు అక్కడకొచ్చి.

ఔనన్నట్లు తల ఊపాడు కృష్ణ.

"మీకే ఉత్తరం ఆవిడ ఇమ్మన్నారు" అంటూ సుకుమారిని చూపిస్తూ మడత పెట్టివున్న కాగితాన్ని అతని చేతికందించి వెళ్ళిపోయాడు.

"సుకుమారి గారూ!"

కృష్ణ పిలుపు ఆమె కర్ణభేరిని చేరిందోలేదో కనురెప్పపాట్లో కనుమరుగైంది.

ఆత్రంగా కాగితం విప్పి ఉత్తరంలోకి దృష్టి సారించాడు కృష్ణ.

కృష్ణగారూ!

ఈ పాటికి మీకు జరిగింది అర్థమైపోయి ఉంటుంది. రాత్రి రాధ స్థానాన్ని ఆక్రమించి ప్రాణ స్నేహితురాలికి ద్రోహం చేశాను. ఐతే మిమ్మల్ని వివాహమాడి ఆమెకు అన్యాయం చేయాలన్న దురుద్దేశం నాకెంత మాత్రం లేదు. ప్రకృతిలో

ఇంకొక్క షాక్

"మా హోటల్ చాలా అప్‌టుడేట్... మేం అన్ని వస్తువులూ కరెంట్‌తోనే చేస్తాం..." చెప్పాడు సర్వర్.

"అయితే ఈ రోజే నన్నా షాకివ్వట్టులేదు. ఇంకొక్క షాక్ ఇస్తారా?" అడిగాడు కస్టమర్.

— భమిడిపాటి వెంకటేశ్వరరావు,
చందానగర్.

ప్రాణులన్నీ వరువంలో అడుగిడుతూనే స్వేచ్ఛగా సెక్స్‌ని అనుభవిస్తాయి. మరి మనుషులకు ఈ కట్టుబాట్లెందుకో నాకర్థం కావడం లేదు. మన సమాజంలో పెళ్లైతేనే తప్ప సెక్సు జోలికి పోవడానికి వీల్లేదు. ఆడదానికి పెళ్ళవాలంటే డబ్బుండాలి. వేలు గుమ్మరిస్తే తప్ప వివాహం కాదు. పెళ్ళికానంత మాత్రాన కోరికలు అణగారి పోతాయా? నా విషయానికొస్తే మాది మిక్కిలి పేద కుటుంబం. నా తల్లికి, తోడబుట్టిన వాళ్ళందరికీ మా అన్నయ్యే ఆధారం. అతడు ఆర్జించే అతిస్వల్పమైన జీతంతో మా రోజులు గడవాలి. ఇటువంటి పరిస్థితులలో పెళ్ళి విషయం ఆలోచించడమే అనుచితం. శూన్యమైన భవిష్యత్తు ను తలచుకుంటూ రోజులు గడిపే నేను వయసు చేసే అల్లరికి తట్టుకోలేక ఒక అడుగు ముందుకు వేశాను. మీ ముఖం చూడలేకే ఈ ఉత్తరం. జరిగిందంతా మరచిపోండి.

ఇట్లు
మీకు ఏమీకాని
సుకుమారి.

రాధాకృష్ణుల తొందరను గమనించిన పెద్దలు మరి ఆలస్యం చేయకుండా వారి వివాహం జరిపించేశారు. పెళ్ళైన నెలరోజులకే కృష్ణకి అనకాపల్లి బదిలీ అయిపోవడంతో భార్యను తీసుకుని ఆ ఊరు వెళ్ళిపోయాడు.

★★★★★

రాత్రంతా గత స్మృతులు మనసును కలవరపెట్ట డంతో నిద్రపట్టలేదు కృష్ణకి. తెలతెల్లవారుతుండగా లేచిపోయి కాలకృత్యాలు ముగించుకుని సుకుమారి ఇంటికి బయలుదేరాడు. ఆమె చెప్పిన చిరునామా ప్రకారం సులభంగానే ఇల్లు చేరుకోగలిగాడు. వాకిట్లో ఐదేళ్ళ కుర్రవాడు గోళీలాడుతున్నాడు.

కృష్ణను సాదరంగా లోపలికు ఆహ్వానించింది సుకుమారి. వెంటనే కొడుకును పిలిచి పరిచయం చేసింది. వాడిలో తన పోలికలు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి.

"బాబూ!" బిడ్డను ఆలింగనం చేసుకున్నాడు కృష్ణ.

"నేను చేసిన పాపాన్ని మూటగట్టుకుని మరీ తిరుగుతున్నావన్న మాట" అన్నాడు సుకుమారి పట్టుకొచ్చిన కాఫీ కప్పు అందుకుంటూ.

"మీరు ఆ ఊరు విడిచిపెట్టి వెళ్ళిపోయాక మా కుటుంబంలో చాలా మార్పులొచ్చాయి. అన్నయ్యకు పెళ్ళైంది. వదినకు మేమెవరం గిట్టేదికాదు. ప్రతిక్షణం ఏదో వంకతో మమ్మల్ని తిడుతూ మా మీద పెత్తనం చలాయించేది. క్రమేణా నా కడుపులో మీ రూపం పెరుగుతోందని తెలుసుకున్నాను. ఇంకా నేను అక్కడుంటే మా అమ్మకు మరిన్ని సమస్యలెదురవుతాయని గుమ్మం దాటాను. ఇప్పుడు నాకు ఈ బాబే సర్వస్వం. వాడి కోసమే బ్రతుకుతున్నాను. భగవంతుడు మా ఇద్దరి జీవనానికి చిన్న ఉపాధి చూపించాడు. స్వేచ్ఛగా బ్రతుకుతున్న నాకు వీడు ఏ రకంగాను పాపం కాదు. నా జీవనజ్యోతి" అన్నది సుకుమారి.

ఆమె మాటలకు కృష్ణ నయనాలు చెమ్మగిల్లాయి.

"సుక్కూ! నాదో చిన్న కోరిక... కాదనవు కదూ!..."

ఏమిటన్నట్లు అతడి వంక చూసింది సుకుమారి.

"మరేంలేదు నా పాపని మన బాబుకి చెల్లాయిని చేయలేవా?"

అతడి మాటలకు అదిరిపడినట్లు చూసింది సుకుమారి.

"కంగారు పడకు. నా మూలంగా నీ జీవితం తాడులేని బొంగరంలా తయారైంది. అదినేను భరించలేను. నీ బ్రతుకును సరిదిద్దవలసిన బాధ్యత నాపైన ఉంది".

"రెండు కత్తులు ఒక ఒరలో ఇమడవు. పైగా నా స్నేహితురాలికి నేను ద్రోహం తలపెట్టలేను. మరెప్పుడూ అటువంటి ఆలోచనను మీ మెదడు లోకి రానీయకండి".

"నువ్వనుకుంటున్నట్లు రాధ ఇప్పుడు జీవించి లేదు.

"కృష్ణా!"

"ఔను సుక్కూ! విధి అత్యంత విచిత్రమైంది. అది మనుషులతో ఎప్పుడు ఎలా ఆడుకుంటుందో ఎవ్వరూ చెప్పలేరు. పాపని ప్రసవిస్తూ రాధ ప్రాణాల్ని విడుస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు. నేనిప్పుడు ఏకాకిని. తల్లిలేని నాపాపను నువ్వు అమ్మవై అక్కున జేర్చుకుని చనిపోయిన నీ స్నేహితురాలి ఆత్మకు శాంతిని కలుగజేస్తే అది ద్రోహం అనిపించుకోదు. ఇప్పుడు చెప్పు నాకోరిక అసమంజసమా?" సూటిగా ప్రశ్నించాడు కృష్ణ ఆమె కళ్ళల్లో కళ్ళుంచి.

"నాకంత అదృష్టమా అన్నట్లున్నాయి ఆమె నయనాలు. మరుక్షణం అనంకల్ప ప్రతీకార చర్యలా ఇరువురూ ఒకటైపోయారు.